552) కాంభోజి

ప॥ ఏమిసేతు నమ్మలాల యిదివో నాకాపిరము । కామించి వలపు పతి కౌగిలే కోరీనీ ।

చ॥ కాయమే కాకల బొందీ గాసీ రమణుని బాసి । పాయమే చిగురించీ బైపైనే ।
చేయి చెక్కిటి మీద జింతలు రేచీగానీ । యేయెడ గను చూపులు యెదురే చూచీని ॥

చ॥ పని పూని పయ్యదే పైపై జారీగానీ । ఘనమైన చన్నులైతే గట్టులయ్యీనీ ।
గొన కొన్న విరహము కోపము పుట్టించీగానీ । ననుపుల సెలవులు నవ్వింపించీని ॥

చ॥ గారవపు నాకౌగిలి కారాలు పుట్టించీగానీ । వూరేటిమోవి తేనెలు వుట్టిపడీనీ ।
యీరీతి శ్రీవేంకటేశు డింతలో నన్ను గలసె । తేరేటి మోము కళలు తెలివిసేసీని ॥